8. గ్రామ్యము: 'లక్షణ విరుద్ధంబగు భాష గ్రామ్యంబు' అని గ్రామ్యమునకు నిర్వచనము. వ్యాకరణ లక్షణములకు సరిపడని, వ్యాకరణ సూత్రములకు లోబడని భాషను 'గ్రామ్యము' అని అంటారు. లోక వ్యవహారమునందుగల భాషను వ్యాకరణము సంస్కరిస్తుంది. ఈవిధంగా సంస్కరింపబడని శబ్దములను గ్రామ్యములుగా పరిగణిస్తారు. ఇటువంటి వాటిని కావ్యములలో ప్రయోగించకూడదు. ఉదా: 'వస్తాడు', తెస్తాడు' మొదలగనవి.

9.సవర్ణము: 'సమాన స్థాన కరణ ప్రయత్నం సవర్ణమ్' అని సవర్ణమునకు నిర్వచనము. అనగా సమానమైన స్థాన, కరణ, ప్రయత్నములు కలిగిన వర్ణము సవర్ణము అని అర్థము. ఏదైనా ఒక వర్ణమును పలకాలంటే నోటిలోని భాగమును నాలుకతో స్పృశించవలెను. నోటిలోని భాగమును 'స్థానము' అని, నాలుక యొక్క భాగమును 'కరణము' అని, స్పృశించుటకు 'ప్రయత్నము' అని పేరు. ఈ విధంగా సమానమైన స్థాన కరణ ప్రయత్నములు కలిగిన వర్ణములను సవర్ణములు అని అంటారు. ఉదా: అ-ఆ; ఇ-ఈ; ఉ-ఊ మొదలగునవి.

10.దంత్యములు: నాలుక కొన (జిహ్వాగ్రము) దంతములను స్పృశించుట వలన ఏర్పడునవి దంత్యములు. అచ్చులలో అ,ఆ, ఉ,ఊ, ఒ,ఓ,ఔలు దంత్యాచ్చులు. వీటితో కలసివచ్చే చ,జలు దంత్యములు మరియు హల్లులలో త, థ,ద,ధ, లు దంత్యములు.

11.తాలవ్యములు: తాలువు = నోటిలోని మూర్ధమునకు, దంత మూలమునకు మధ్య ప్రదేశమును 'తాలువు' అని అంటారు. 'తాలువు' అనగా అంగిలి. నాలుక యొక్క కొన తాలువును స్పృశించుట ద్వారా ఏర్పడునవి తాలవ్యములు. అచ్చులలో ఇ, ఈ, ఎ, ఏలు తాలవ్యాచ్చులు. వీటితో కలసి వచ్చే చ, జలు తాలవ్యములు.

12.ఉపధ: 'ఉపధ' అనగా 'తుది వర్ణమునకు ముందు వర్ణము' కేవలము హల్లునుగాని, (క్, గ్ మొ॥వి) వర్ణము అని అంటారు. ఉదాహరణకు 'తెలుగు' అనే పదములో త్,ఎ,ల్,ఉ,గ్,ఉ అనే ఆరు వర్ణములు ఉన్నాయి. ఇందులో చివరి వర్ణము 'గ్'. దీనికి ముందరి వర్ణము 'ఉ' కాబట్టి 'ఉ' అనే వర్ణము ఉపధ. ఉపధ అనునది పదములోని చివరి వర్ణమునకు ముందు ఉన్న వర్ణము యొక్క స్థానమునకు సంకేతము.

13.ద్రుతము: 'నకారంబు ద్రుతంబు' అని ద్రుతమునకు నిర్వచనము. అనగా నకారమును ద్రుతము అని పిలుస్తారని అర్థము. ను,ని,న్॥ ఇకారము మీద వచ్చినచో 'ను' అనునది 'ని' గా మారును. హల్లు గాని అవసానము (చివర) గాని పరమైనచో ను అనునది 'న్' గా మారును. ద్రుతము మార్పును పొందకుండా అలాగే ఉండిపోయినప్పుడు (ప్రకృతి భావము కలిగినప్పుడు) 'ను' అనియే ఉండును. కాబట్టి 'ను' అను వర్ణమే ని, న్ అను రెండు రూపములను పొందుతున్నది. ఈ మూడు రూపములలోను మార్పును పొందకుండా స్థిరముగా ఉండునది నకారము కాబట్టి నకారము ద్రుతము.

14.ద్రుత ప్రకృతికములు: 'ద్రుతాంతములయిన పదములు ద్రుత ప్రకృతికములు' అని నిర్వచనము. 'ద్రుతము' అనగా నకారము. ద్రుతము అంతమందు అనగా చివర కలిగిన పదములు ద్రుత ప్రకృతికములు అని అర్థము. వీటినే ద్రుతాంతములు అని కూడ అంటారు. ఉదా: తాను, నేను, నన్నున్, వచ్చెదన్, ఎంతయున్ మొదలగునవి.

15. కళలు: 'ద్రుత ప్రకృతులు కాని శబ్దంబులు కళ లనంబడు'. ద్రుతము అనగా నకారము. నకారము చివర కలిగిన పదములు ద్రుత ప్రకృతికములు. నన్నున్, తాను, నేను మొ॥వి. ద్రుత ప్రకృతికములు కాని మిగిలిన శబ్దములను 'కళలు' అని అంటారు. ఉదా: రాము డు, అమ్మ, నాయొక్క, వచ్చితిమి మొదలగునవి.

16.బిందువు: 'బిందువు' అనగా సున్న అని అర్థము. దీనికే 'అనుస్వారము' అని పేరు. ఎప్పుడూ అచ్చు వెంబడినే ఉపయోగింపబడుట చేత దీనికి ఈపేరు కలిగినది. అనుస్వారము రెండు విధములు. 1. అర్ధానుస్వారము( ) దీనిని అరసున్న

ని, అర్ధ బిందువు అని, ఖండ బిందువు అని కూడ అంటారు. 2.పూర్ణానుస్వారము. ( ) దీనిని నిండు సున్న అని, నెఱసున్న ని, పూర్ణ బిందువు అని కూడ అంటారు.

ంధి పరిచ్ఛేదము

.సంధి: "పూర్వ పర స్వరంబులకు పర స్వరంబేకాదేశంబగుట సంధి యనంబడు" అని సంధికి నిర్వచనము. స్వరము అనగా చ్చు. పూర్వ స్వరము అనగా రెండుపదములను విడదీసినప్పుడు మొదటి పదము చివర ఉన్న అచ్చు పూర్వ స్వరము. రెండవ దము మొదట ఉన్న అచ్చు పర స్వరము. పూర్వాచ్చుకి, పరాచ్చు రెండింటికి బదులుగా పరములో ఉన్న అచ్చు ఒక్కటే చ్చినట్లయితే దానిని సంధి అని అంటారు. ఉదా: రాముడు+అతడు అని ఉన్నప్పుడు పూర్వ స్వరము 'ఉ' పర స్వరము 'అ'. ఈ ండు అచ్చులకు పరాచ్చు 'అ' ఏకాదేశముగా వచ్చి 'రాముడతడు' అని అవుతుంది. తెలుగులో సంధి అంటే పూర్వ స్వరమునకు, ర స్వరమునకు పర స్వరమే ఏకాదేశముగా రావటం అని అర్థము.

2.వైకల్పికము: వైకల్పికము లేదా వికల్పము అనగా ఒక సూత్రములో విధించిన కార్యము జరుగుటకుగాని, జరుగకుండుటకు గాని అవకాశముండుట. అనగా సూత్రములో విధించిన కార్యము జరుగుట వలన ఒక రూపము, జరుగకపోవుట వలన ఒకరూపము - రెండు రూపములు కలుగును. ఉదా: నన్నున్ + అడిగె అని ఉన్నప్పుడు సంధి జరిగినచో పూర్వ పర స్వరములకు పర స్వరము ఏకాదేశమై 'నన్నడిగె' అగును. సంధి రాని యెడల 'నన్ను నడిగె' అని యగును.

3.బహుళము: 'బహుళము' అనగా అనేక విధములుగా అని అర్థము. వ్యాకరణములో బహుళము నాలుగు విధములుగా ఉ ంటుంది. అవి. 1. ప్రవృత్తి. అనగా సూత్రములో చెప్పబడిన కార్యము నిత్యముగా వచ్చుట 2. అప్రవృత్తి. అనగా సూత్రములో చెప్పబడిన కార్యము నిత్యముగా రాకుండుట. 3.విభాష. అనగా సూత్రములో చెప్పబడిన కార్యము వచ్చుట మరియు రాకుండుట 4. అన్యత్వము. అనగా సూత్రములో చెప్పబడిన కార్యము వేరే విధముగా జరుగుట గాని లేక సూత్రము నందలి విధానము అన్యమునకు కలుగుట గాని జరుగుట.

4.అగమము: 'ఆగమంబనగా వర్ణాధిక్యంబు'. అనగా అదనము అని అర్థము. అనగా ఒక వర్ణము అదనముగా వచ్చి చేరుట. 'మిత్రవత్ ఆగమమ్' ఆగమము ఒక పదము లేదా సంధి కార్యములోని వర్ణములకు లోపము కలుగకుండా మిత్రుని వలె అదనముగా వచ్చి చేరుతుంది. ఉదా: యడాగమము = యట్ + ఆగమము. 'య' అను వర్ణము అదనముగా వచ్చును. మా + అమ్మ = మాయమ్మ; రుగాగమము = 'రు' అను వర్ణము అదనముగా వచ్చును. ఉదా: పేద + ఆలు = పేదరాలు. ఈవిధముగానే నుగాగమము, టుగాగమము మొదలైనవి.

5.ఆదేశము: ఆదేశము అనగా వ్యాకరణ సూత్రముల ప్రకారము ఒక వర్ణమును తొలగించి దాని స్థానములో మరియొక వర్ణము వచ్చుట. 'శత్రువత్ ఆదేశమ్' అనగా శత్రువు వలె అంతకుముందు ఉన్న ఒక వర్ణమును తొలగించి మరొక వర్ణము వచ్చును. ఉ దా: గసడదవాదేశము. వాడు + కొట్టె అని ఉన్నప్పుడు ప్రథమా విభక్తి ప్రత్యయము మీద వచ్చిన 'క' అనే పరుషము స్థానములో గ అనే సరళము ఆదేశమై, 'వాడు గొట్టె' అనే రూపము ఏర్పడును.

6.విభాష: 'నవేతి విభాషా' అని విభాషకు నిర్వచనము. నిషేధము, వికల్పము కలిసి ఉంటే దానిని విభాష అని అంటారు. వికల్పము అంటే సూత్రము ప్రవర్తించుట వలన ఒక రూపము ప్రవర్తించకపోవుట వలన ఒక రూపము రెండూ కలుగుతాయి. నిషేధము అంటే సూత్రములో విధించిన కార్యమును కొన్నింటికి జరుగరాదు అని నిషేధించుట జరగుతుంది. దీనిని నిషేధము అని అంటారు. ఈవిధంగా నిషేధము, వికల్పము రెండూ ఉంటే దానిని విభాష అంటారు.

7.సంశ్లేషము: 'సంశ్లేషము' అనగా ద్రుతము మీది హల్లుతో కూడుకొనుట' అని అర్థము. ద్రుతము అనగా నకారము. ద్రుతము దాని తర్వాతి హల్లుతో కలసి సంయుక్తముగా ఏర్పడితే దానిని సంశ్లేషము అంటారు. ఉదా: పూచెను+కలువలు = పూచెను+గలువలు = పూచెన్గలువలు (న్గ). 'న్గ' అనునది సంశ్లేషము.

8.లోపము: 'అదర్శనం లోపః' అని లోపమునకునిర్వచనము.కనిపించకుండాపోవుటకు లోపమని పేరు.ఉదా: వ్యాకరణ

నియమము ప్రకారము ద్రుతమునకు సరళము కాని, స్థిరము కాని పరమైతే దానికి లోపము వస్తుంది. కాబట్టి వచ్చెను + గోవులు అని ఉన్నప్పుడు ద్రుతమునకు సరళము పరముగా ఉంది కాబట్టి లోపము కలిగి 'వచ్చె గోవులు'అని అగును.

9.వర్గములు: వ్యాకరణవేత్తలు హల్లులను ఐదు వర్గములుగా విభజించారు. అవి:

1.క వర్గము – క,ఖ,గ,ఘ,ఙ

2.చ వర్గము – చ,ఛ,జ,ఝ,ఞ

3.ట వర్గము – ట,ఠ,డ,ఢ,ణ

4.త వర్గము – త,థ,ద,ధ,న

5.ప వర్గము – ప,ఫ,బ,భ,మ

10.పరుషములు: ప్రతి వర్గములోను మొదటి అక్షరాలైన క,చ,ట,త,ప లను వర్గ ప్రథమాక్షరములు లేదా పరుషములు అని అంటారు.

11.వర్గయుక్కులు: ప్రతి వర్గములోను రెండవ అక్షరాలు – (వర్గ ద్వితీయాక్షరాలు), మరియు ఖ,ఛ,ఠ,థ,ఫ మరియు నాల్గవ అక్షరాలైన ఘ,ఝ,ఢ,ధ,భ (వర్గ చతుర్థాక్షరములు) లను వర్గయుక్కులు అని అంటారు.

12.సరళములు: ప్రతి వర్గములోను మూడవ అక్షరాలైన గ,జ,డ,ద,బ లను వర్గ తృతీయాక్షరములు లేదా సరళములు అని అంటారు.

13.అనునాసికములు: ప్రతి వర్గములోను ఐదవ మరియు చివరి అక్షరాలైన ఙ,ఞ,ణ,న,మ లను వర్గ పంచమాక్షరములు లేదా అనునాసికములు అని అంటారు. నాసిక = ముక్కు. నాసికను అనుసరించి పలుకబడు అక్షరములు కాబట్టి వాటిని అనునాసికములు అంటారు.

14.క్త్వార్థకము: భూతకాలిక అసమాపక క్రియ క్త్వార్థకము అనబడును. సమాపక క్రియ అనగా సంపూర్ణమైన క్రియ. ఉదా: వచ్చెను. అసమాపక క్రియ అనగా అసంపూర్ణమైన క్రియ. భూతకాలములో అనగా జరిగిపోయిన కాలములో అసమాపక క్రియను క్త్వార్థకము అంటారు. ఇది ఎప్పుడూ ఇదంతమై ఉంటుంది. ఇదంతము= హ్రస్వ ఇకారము (ఇ) అంతమందు కలది. అనగా క్త్వార్థకములో హ్రస్వ ఇకారము చివరలో ఉంటుంది. ఉదా: వచ్చి, చూసి, మొదలగునవి.

15.అమ్రేడితము: 'ద్విరుక్తము యొక్క పరరూపమామ్రేడిత మనంబదు' అని అమ్రేడితమునకు నిర్వచనము. ద్విరుక్తము అనగా రెండు సారులు పలుకబడినది. పర రూపము=తరువాతి రూపము. ఒకేమాటను రెండు సారులు పలికినచో రెండవ సారి పలికిన మాటను అమ్రేడితము అని అంటారు. ఉదా: ఔర+ఔర అని అన్నప్పుడు రెండవ సారి పలికినదానిని అమ్రేడితమని అంటారు.

16.ఆదేశ సరళము: గ,జ,డ,ద,బ అను ఐదు అక్షరములు సరళములు. గంప, జడ, దంబము, దూత, బంతి, మొదలగు పదములలోని గ,జ,డ,ద,బలు సహజ సరళములు. కాని కొన్ని సందర్భములలో వ్యాకరణ నియమముల ప్రకారము పరుషములను తొలగించి వాటి స్థానములో వచ్చిన సరళములను ఆదేశ సరళములు అంటారు. ఉదా: పూచెను + కలువలు. ఇందులో కకారము పరుషము. 'ద్రుత ప్రకృతికముమీది పరుషములకు సరళములగు' అను వ్యాకరణ నియమమును బట్టి 'పూచెను గలువలు' అను రూపము ఏర్పడుతుంది. ఇందులోని గకారము ఆదేశ సరళము.

17.స్త్రీ సమము: ప్రథమైక వచన ప్రత్యయము లోపించిన శబ్దములను స్త్రీ సమములు అంటారు. ప్రథమ + ఏక వచనము = ప్రథమైక వచనము. డు,ము,వు అనునవి ప్రథమా విభక్తి ఏక వచన ప్రత్యయములు. ఉదాహరణకు అతడు ప్రథమా విభక్తిలో ఉన్నది. 'డు' అనునది ప్రథమా విభక్తి ప్రత్యయము అని తెలుస్తూ ఉంటుంది. అయ్య, అమ్మ మొదలగు పదములలో డు,ము,వు అనే ప్రథమా విభక్తి ఏక వచన ప్రత్యయములు లేవు. అంతమాత్రమున వాటిలో ప్రథమా విభక్తి ప్రత్యయము చేరలేదు అని అనకూడదు. ప్రత్యయము చేరి లోపించింది అనాలి. ఇది వ్యాకరణ మర్యాద. ఆవిధంగా ప్రథమైక వచన ప్రత్యయము లోపించిన పదములును స్త్రీసమములు అంటారు. ఇవి సాధారణంగా అచ్చ తెలుగు పదములై ఉంటాయి.

సమాస పరిచ్ఛేదము

1.సమాసము: 'సమర్థంబులగు పదంబులేక పదం బగుట సమాసంబు'. వేరు వేరుగా ఉన్న పదములకు ఒకే అర్థమునందు అన్వయము కలిగించుట 'సామర్థ్యము' అనబడుతుంది. ఈ విధంగా సామర్థ్యము కలిగిన వేరు వేరు పదముల సముదాయ రూపమునకు 'సమాసము' అని పేరు. ఉదా: 'రాజు' అనగా ప్రభువు అని అర్థము. 'నందనుడు' అనగా కుమారుడు అని అర్థము. రెండింటిని రాజు యొక్క నందనుడు అనే అర్థమున వర్తింపచేసినప్పుడు 'రాజనందనుడు' అను సమాసము ఏర్పడుతుంది.

2.త్రికము: ఆ,ఈ,ఏ అను మూడు సర్వనామములను 'త్రికము' అంటారు.'ఆ' అనునది దూరమును నిర్దేశించును. 'ఈ' అనునది దగ్గరను నిర్దేశించును. 'ఏ' అనునది ప్రశ్నార్థకము.

3.ధాతుజ విశేషణము: 'ధాతువు' అనగా క్రియ. విశేషణము అనగా వస్తువు యొక్క గుణ రూప విశేషములను తెలుపునది. ధాతుజ విశేషణము అనగా క్రియా పదముల వలన ఏర్పడిన విశేషణము. ఉదా: వచ్చిన, వచ్చుచున్న, వచ్చెడు, వచ్చుచున్నవాడు మొదలగునవి.

4. తత్పురుషము: ఉత్తర పదార్థ ప్రధానము తత్పురుష సమాసము. తత్పురుషము రెండు విధములు. 1. వ్యధికరణము 2. సమానాధికరణము. ద్వితీయాది విభక్తులు మీది పదముతో సమసించిన యెడల దానిని వ్యధికరణము అంటారు. దీనినే వ్యవహారములో తత్పురుషము అని అంటారు. ఉదా: నెలతాల్పు - నెల తక్కువ వాడు - దేవర మేలు - దొంగ భయము - రాముని బాణము - మాట నేర్పరి - విశేషణమునకు విశేష్యముతోడ సమాసము నకు సమానాధికరణము అని పేరు. దీనినే వ్యవహారములో కర్మధారయము అంటారు. ఇందులో పూర్వపదము విశేషణము, ఉత్తర పదము విశేష్యము అయి ఉంటుంది. ఇందలి పూర్వ పదము ప్రథమాంతమై కాని స్త్రీ సమమై కాని ఉంటుంది. ఉదా: సరసపు వచనము - తెల్ల గుఱ్ఱము - మంచి రాజు.

5.ద్విగు : కర్మధారయ సమాసమే సంఖ్యా పూర్వకమైతే దానిని ద్విగు సమాసము అంటారు. ఉదా: ముజ్జగములు - ముల్లోకములు.

6.బహువ్రీహి: అన్య పదార్థ ప్రధానము బహువ్రీహి. ఉదా: ముక్కంటి - చలి వెలుగు.

7. ద్వంద్వము: ఉభయ పదార్థ ప్రధానము బహువ్రీహి. ఉదా: తల్లిదండ్రులు అన్నదమ్ములు.

సూత్రములకు వ్యాఖ్యానము

1.సంజ్ఞా పరిచ్ఛేదము

1.తెనుగునకు వర్ణములు ముప్పదియారు.

వ్యాఖ్య: ఇక్కడ 'తెనుగు' అనగా అచ్చ తెనుగు అని అర్థము. సంస్కృత సమములు తప్ప మిగిలినవానిని అనగా సంస్కృత భవములు, ప్రాకృత సమములు, ప్రాకృత భవములు, దేశ్యములు అను నాలుగింటిని 'అచ్చ తెనుగు' అని అంటారు. ఇటువంటి తెలుగు భాషలో ముప్పది ఆరు వర్ణములు ఉన్నాయి. అవి: అ,ఆ,ఇ,ఈ, ఉ, ఊ,ఎ,ఏ,ఐ,ఒ,ఓ,ఔ అం,అ: అను అచ్చులు, క,గ,చ,చ,జ,జ,ట,డ,ణ,త,ద,న,ప,బ,మ,య,ర,ల,వ,స,హ,ళ అను హల్లులు.

సంస్కృత వర్ణమాలలో లేకుండా తెలుగు వర్ణమాలలో మాత్రమే ఉన్న వర్ణములు- ఎ,ఒ, ,చ,జ ॥ ఈ ఐదు వర్ణములు ఏ పదమునందు ప్రయోగింపబడుతాయో, ఆ పదములు నిశ్చయముగా అచ్చ తెలుగు పదములు అని చెప్పవచ్చు.

2.దంత్య తాలవ్యంబు లైన చజలు సవర్ణంబులు.

వ్యాఖ్య: దంత్యమైన చ వర్ణము, తాలవ్యమైన చ వర్ణము మరియు దంత్యమైన జ వర్ణము, తాలవ్యమైన చ వర్ణము సవర్ణములు అని అర్థము. అనగా దంత్య చకారము మరియు తాలవ్య చకారము సమానములు. మరియు దంత్య జకారము, తాలవ్య జకారము సమానములు. ఇ,ఈ,ఎ,ఏ అను అచ్చులతో కలసి వచ్చే చకారము, జకారము తాలవ్యములు. ఉదాహరణకు చిలుక, చీమ, చెలి, చేమ జిల, జీడి, జెట్టి, జేజె వంటి పదములలోని చకార జకారములు తాలవ్యములు. నాలుక యొక్క కొన తాలువును స్పృశించుట వలన ఏర్పడునవి తాలవ్యములు. తాలువు అనగా అంగిలి. అ,ఆ,ఉ ,ఊ,ఒ,ఓ అనే అచ్చులతో కలసి వచ్చే చకారము, జకారము దంత్యములు. ఉదాహరణకు చలి, చాప, చుక్క చూపు, చొక్కు చోటు, చౌక, జముడు, జాతర, జున్ను, జూలు, జొన్న, జోలి, జౌకు వంటి పదములలోని చకార జకారములు దంత్యములు.

3. హ్రస్వము మీది ఖండ బిందువునకు పూర్ణ బిందువు వైకల్పికముగానగు.

వ్యాఖ్య: 'బిందువు' అనగా సున్న అని అర్థము. హ్రస్వాక్షరముల మీదనున్న అర్ధ బిందువునకు బదులుగా పూర్ణ బిందువు వైకల్పికముగా కలుగుతుంది అని సూత్రార్థము. అ,ఇ,ఉ,ఎ,ఒ అనునవి హ్రస్వాచ్చులు. ఈ అచ్చులతో కలసి ఉన్న హల్లులు హ్రస్వాక్షరములు. సూత్రవిధి వైకల్పికము కాబట్టి సూత్రములో విధింపబడిన కార్యము జరుగుట వలన ఒక రూపము, జరుగక పోవుట వలన ఒక రూపము రెండు విధములుగా ఉంటాయి. ఉదాహరణకు 'అద కువ' అను శబ్దములో అరసున్న 'ద' అనే హ్రస్వాక్షరముపై ఉంది. కాబట్టి సూత్రవిధిని బట్టి అరసున్నకు నిండు సున్న రాగా 'అదంకువ' అగును. సూత్రవిధి వైకల్పికము కాబట్టి నిండు సున్న రాకుండా 'అద కువ' అనే రూపము కూడ ఉండవచ్చును. ఈ విధముగానే అర టి-అరంటి; ఎఱు గుట-ఎఱుంగుట; బల గము-బలంగము; మగ టిమి-మగంటిమి మొదలైన రూపములు ఏర్పడుతాయి.

4.దీర్ఘము మీద సాధ్య పూర్ణము లేదు.

వ్యాఖ్య: సాధ్య పూర్ణము = వ్యాకరణ నియమము వలన సాధింపదగిన పూర్ణానుస్వారము. అనుస్వారము సిద్ధము, సాధ్యము అని రెండు విధములు. సిద్ధము అనగా శబ్దములో సహజముగా ఉన్న అనుస్వారము అని అర్థము. ఉదా: అందము, చందము. సాధ్యము అనగా శబ్దములో సహజముగా లేకుండా వ్యాకరణ నియమము వలన వచ్చిన అనుస్వారము అని అర్థము. ఉదా: చెందొవ (చెన్ను+తొవ)

ఆ,ఈ,ఊ,ఏ,ఐ,ఔ అను అచ్చులు దీర్ఘములు. ఇవి మరియు వీటితో కలసి వచ్చే హల్లులు దీర్ఘాక్షరములు. దీర్ఘాక్షరముల మీద సాధ్య పూర్ణము ఉండదు అని సూత్రార్థము. ఒక్కొక్కప్పుడు వ్యాకరణ నియమమును బట్టి ద్రుతము యొక్క స్థానములో అర్ధ బిందువు, ఖండ బిందువు వస్తాయి. కాని ప్రస్తుత సూత్రము ప్రకారము ద్రుతము యొక్క

స్థానములో కూడ దీర్ఘము మీద పూర్ణబిందువు రాదు. ఉదా: వా దు, వీ దు మున్నగు శబ్దములలోని బిందువు వ్యాకరణ నియమము వలన వచ్చినది. కాబట్టి ఇది సాధ్య బిందువు. కాబట్టి ఇచ్చటి వా,వీ మొ॥ దీర్ఘాక్షరముల మీద పూర్ణ బిందువు రాదు. కాబట్టి ఇటువంటి శబ్దములలో ఖండ బిందువు మాత్రమే ఉంటుంది. వా దు, వీ దు, రా దు, లే దు, కా బోలు, కా బట్టి, గో గులు, రే గులు మొదలగునవి.

5.యకారంబును వువూవొవోలును దెలుగు మాటలకు మొదట లేవు.

వ్యాఖ్య: అచ్చ తెలుగు మాటలకు మొదట 'య' గుణింతములోని యే అక్షరము నిల్వదు. ఆ విధంగానే వు,వూ,వొ,వో అనే అక్షరములు అచ్చ తెలుగు మాటలకు మొదటి అక్షరములుగా ఉండవు. అని సూత్రార్థము. ప్రాచీనాంధ్ర భాషలో 1. సంస్కృత సమములు 2. ప్రాకృత సమములు 3. సంస్కృత భవములు 4. ప్రాకృత భవములు 5.దేశ్యములు అని ఐదు విధములైన పదజాలము ఉంది. వీనిలో ఒక్క సంస్కృత సమములు తప్ప మిగిలిన నాలుగు విధములైన శబ్దములను 'అచ్చ తెలుగు' అంటారు.

ఎవ దు, ఎక్కడ మొదలగు శబ్దములలోని యకారాన్ని తెలిసినవారు కూడ యెవదు, యెక్కడ మొదలగు విధముగా పలకటం వ్రాయటం చేస్తూ ఉంటారు. ఆ విధంగానే 'ఊరు' అనటానికి వూరు అని, ఒకదు అనటానికి వొకదు అని వ్రాస్తూ ఉంటారు.ఇటువంటి శబ్దములలో ఎ,ఒ అని అచ్చులు మాత్రమే ఉండాలి. ఇంకా, యకారము అనగా 'య' నుండి 'యః' వరకు ఉన్న అక్షరములలో యే అక్షరము కూడ తెలుగు మాటలకు మొదట ఉండవు. కాబట్టి వు,వూ,వొ,వోలతో మొదలయ్యే శబ్దములు, యకారమును మొదట కలిగి ఉన్న శబ్దములు తప్పకుండా తత్సమములై ఉంటాయని మనము నిర్ణయింపవచ్చును. ఉదా: వోధ, వోధవ్య, యముడు, యుద్ధము మొ॥వి.

'హరియత దు', 'నిద్రవోయె' మొదలగు శబ్దములలోని 'య', మరియు 'వో' అనునవి సంధి వశమున వచ్చినవి గాని పదములలో సహజ సిద్ధముగా ఉన్నవి కాదు. కాబట్టి ఆవిధంగా ఉండటానికి ఆక్షేపము లేదు.

6. ద్రుత ప్రకృతులుగాని శబ్దంబులు కళలనంబడు.

వ్యాఖ్య: ద్రుతము అనగా నకారము. ద్రుతము అంతమందు కలిగిన శబ్దములను 'ద్రుతాంతములు' లేదా 'ద్రుత ప్రకృతికములు' అని అంటారు. ఉదా: నన్నున్, నాచేతన్ మొదలగునవి. ద్రుతాంతములు కాని శబ్దములను 'కళలు' అని అంటారు అని సూత్రార్థము.

ఉదా: రాముడు, రాములు, హయము, విష్ణువు, గోడ, మేడ, అయ్య, అమ్మ, రామునికయి, జ్ఞానముబట్టి, నాయొక్క, వచ్చిరి, వచ్చితివి, వచ్చితిరి, వచ్చితిమి, రాదు, రారు, రాదు, రావు, రాము, కొట్టక, తిట్టక, ఎత్తిలి, ఒత్తిలి, ఊరక, మిన్నక, బళి, అక్కట, ఏల మొదలైన శబ్దములు కళలు.

7. యరలవలు లఘువులని యలఘువులని ద్వివిధంబులగు.

వ్యాఖ్య: య,ర,ల,వ అను నాలుగు అక్షరములు లఘువులని, అలఘువులని రెండేసి విధములుగా ఉంటాయి అని అర్థము. 'లఘువు' అనగా తేలికైనది అని అర్థము. అనగా తేల్చి పలుకబడునది. 'అలఘువు' అనగా తేలిక కానిది అని అర్థము. అనగా ఒత్తి పలుకబడునది.

1. య :-'హరి+అతదు ఇచ్చట సంధి జరుగదు. కాబట్టి యడాగమము కలిగి 'హరియతదు' అయినది. కావున ఇచ్చటి యకారము సహజ సిద్ధము కాదు. ఆగమము. కాబట్టి ఇది లఘువు. 'కాయ', 'మాయ' మొదలగు మాటలలో ఉన్న సహజ సిద్ధమైన యకారము అలఘువు.

2. ర :-'విఱుగు', 'మెఱుగు' మొదలగు శబ్దములలోని ఱ వర్ణమును అలఘు రేఫము అని అంటారు. ఇదియే శకట రేఫము.(బండి రా). పెరుగు, కరుగు మొ॥ శబ్దములలోని రేఫము లఘువు.

3.ల :- 'ఏఱు+లు= ఏళులు; త్రాడు+లు=త్రాళులు; పాలు+లు=పాళులు. ఈ ఉదాహరణలలో ఱ,డ,ల అను వర్ణములకు బదులుగా ళకారము వచ్చినది. ఈవిధముగా ఱ,డ,ల లకు ఆదేశముగా వచ్చిన ళకారమును అలఘు లకారము

అని అంటారు. 'తల','నెల' మొదలగు శబ్దములలోని లకారము లఘువు.

4. వ :- కొన్ని సందర్భములలో 'ప' కు ఆదేశముగా 'వ' వచ్చును. దీనిని 'పాదేశ వకారము' అని అంటారు. ఉ దా : అతడు+పలికె = అతడు వలికె. అతడు అనునది ప్రథమా విభక్తి లో ఉంది కాబట్టి దానిమీద వచ్చిన ప అను పరుషము వకారముగా మారి అతడు వలికె అని యగును. ఇక్కడ 'ప' స్థానములో ఆదేశముగా వచ్చిన వకారము లఘువు. వల, వాగు మున్నగు పదములలోని సహజమైన వకారము అలఘువు.

సారాంశమేమనగా, వ్యాకరణము ప్రకారము ఏర్పడే య,వ లు లఘువులు. శబ్ద సిద్ధములయిన య,వ లు అలఘువులు. శకల రేఫము అలఘువు. సాధురేఫము లఘువు. డ,ర,ల లకు ఆదేశముగా వచ్చే లకారము అలఘువు. శబ్ద సిద్ధమయిన లకారము లఘువు.

8. త్రిలింగ దేశ వ్యవహార సిద్ధంబగు భాష దేశ్యంబు.

వ్యాఖ్య: శ్రీశైలము, ద్రాక్షారామము, కాళేశ్వరము అను మూడు శివలింగ క్షేత్రములను కలిగియున్న ప్రదేశము త్రిలింగ దేశము. త్రిలింగ దేశములో వ్యవహారములో ప్రసిద్ధి పొందిన భాషకు దేశ్యము అని పేరు. ఈ దేశ్యములకు సంస్కృతములో కాని, ప్రాకృతములో కాని మూల రూపములు ఉండవు. అని అర్థము.

ఉదా: ఊరు, పూరు, ముల్లు, ఇల్లు, కోట, పూట, దూడ, మేడ, కోతి, లేత, తావి, మోవి మొదలైనవి దేశ్య పదములు. తెలుగు భాషలో సంస్కృత సమములు, ప్రాకృత సమములు (తత్సమములు) సంస్కృత భవములు, ప్రాకృత భవములు, (తద్భవములు), దేశ్యములు అని అయిదు విధములైన పదములు ఉంటాయి.

9. లక్షణ విరుద్ధంబగు భాష గ్రామ్యంబు.

వ్యాఖ్య: వ్యాకరణ లక్షణములకు సరిసడని భాషను 'గ్రామ్యము' అంటారు అని సూత్రార్థము. గ్రామ్య భాష అంటే అపభ్రంశమనియే భావము. లోకములో వ్యవహారములో ఉన్న భాషను, కావ్య వ్యవహారములో ఉన్న భాషను వ్యాకరణము సంస్కరిస్తుంది. ఇలా సంస్కరింపబడని శబ్దములను గ్రామ్యములుగా పరిగణిస్తారు. 'వస్తాడు', 'తెస్తాడు' మున్నగునవి గ్రామ్యములు. ఇటువంటి పదములను కావ్యభాషలో ప్రయోగించకూడదు. వీటినే 'వచ్చును', 'తెచ్చును' మొదలగు విధముగా సంస్కరించినచో ప్రయోగించటానికి ఆక్షేపము లేదు. కేవలము వ్యవహారములో ఉన్న గ్రామ్య శబ్దములు ప్రయోగానికి యోగ్యములు కావు. వస్తాడు, తెస్తాడు, వచ్చేని, తెచ్చేని, వచ్చేవాడు, తెచ్చేవాడు, వచ్చేటివాడు, తెచ్చేటివాడు - ఇటువంటి భాష కావ్యములలో ప్రయోగించకూడదు.

10. అర్య వ్యవహారంబుల దుష్టంబు గ్రామ్యంబు.

వ్యాఖ్య: అర్యులు అనగా తిమ్మలు. తిమ్మలు, పెద్దలు అయినవారు కావ్యములలో ప్రయోగించిన మాటలలో గ్రామ్యములు ఉన్నప్పటికీ, వాటిని స్వీకరించవలెనని సూత్రార్థము. గ్రామ్యములు అనగా కావ్య ప్రయోగార్హత లేని శబ్దములు.

ఏదయినా ఒక గ్రామ్య శబ్దము కవుల కావ్యములలో ప్రవేశించిందంటే, ఆ శబ్దము అప్పటికే లోక వ్యవహారములో విస్తృతి ప్రసిద్ధి పొందినదై ఉంటుంది. ఆ విధముగా తిమ్మ జన వ్యవహారంలో రూఢిని పొందిన శబ్దమే కావ్యములో ప్రవేశించగలదు. కాబట్టి గ్రామ్య శబ్దమే అయినా, లోక వ్యవహారములో స్థిరపడి ఉండటం వలన, కవుల చేత ఆదరింపబడటం వలన కొన్ని గ్రామ్య శబ్దములు అనింద్యములుగా పరిగణింపబడుతాయి. అటువంటి శబ్దములను 'అనింద్య గ్రామ్యములు' అని వ్యవహరిస్తారు. అటువంటి వాటిని పూర్వ కవులు ప్రయోగించినట్లయితే, వాటిని ఆ విధంగానే స్వీకరించాలి గాని అటువంటి వాటిని కొత్తగా కల్పించి వాడకూడదు.

సమాస పరిచ్ఛేదము

1. కర్మధారయంబు త్రిక స్త్రీసమ ముగంత ధాతుజ విశేషణ పూర్వ పదంబయి యుండు.

వ్యాఖ్య: కర్మధారయ సమాసములో పూర్వ పదముగా నాలుగు విధములైన పదములలో ఒకటి ఉంటుంది. అవి: 1. త్రికము 2. స్త్రీసమము 3. ముగంతకాంత పదము 4. క్రియా జన్య విశేషణము. మరియు ఇది విశేష్యముగా అన్న ఉత్తర పదముతో సమాసముగా ఏర్పడుతుంది.

త్రికము = ఆ, ఈ, ఏ అను మూడు సర్వనామములను 'త్రికము' అంటారు. ఇవి నిర్దేశాత్మక సర్వనామములు. 'ఆ' అనునది దూరమును నిర్దేశిస్తుంది. 'ఈ' అనునది దగ్గఱను నిర్దేశిస్తుంది. 'ఏ' అనునది ప్రశ్నార్థకము. ఆ + చందము; ఈ + చిందము; ఏ + బ్యందము. వీటియందు పూర్వ పదములు నిర్దేశాత్మక సర్వనామములు.

స్త్రీ సమము = ప్రథమైక వచనము లోపించిన శబ్దమును స్త్రీ సమము అంటారు. (ప్రథమైక వచనము = ప్రథమ + ఏక వచనము). నామ వాచకములై ఉండి, డు, ము, వు అనే ఏక వచన ప్రత్యయములు చేరని శబ్దములను స్త్రీ సమములు అని అంటారు. వాడి + మాట; పోడి + పాట. వీటియందు పూర్వ పదములు స్త్రీ సమములు. వీటియందు ప్రథమైక వచనమునందు కావలసిన ప్రత్యయము ఏమీ చేరలేదు.

ముగంతము = ముక్ + అంతము. ము వర్ణము అంతమునందు కలిగిన పదములు. ఉదా: బెడిదము + అడిదము. ఇందులో పూర్వ శబ్దము ము వర్ణకాంతము. "కర్మధారయంబుల ముగంతకంబునకు బుంపు లగు" అను సూత్రముచే బెడిదపు + అడిదము అని యైనది. తరువాత "కర్మధారయంబులం దుత్తున కచ్చు పరంబగునపుడు టుగాగమంబగు" అను సూత్రము చేత బెడిదపు + టు + అడిదము = బెడిదపుటడిదము అని అగును.

ధాతుజ విశేషణము = క్రియా పదము వలన ఏర్పడిన విశేషణము. వచ్చిన, వచ్చుచున్న, వచ్చెడు, రాగల, రాని మున్నగునవి ధాతుజ విశేషణములకు ఉదాహరణములు.

2. స్త్రీసమ ఘటితంబ యొకానొకందు బహువ్రీహి చూపట్టెడు.

వ్యాఖ్య: తెలుగులో బహువ్రీహి సమాసము స్త్రీ సమ పదములతో ఏర్పడుతుంది అని సూత్రార్థము. అనగా బహువ్రీహి సమాసములోని పూర్వ పదము, ఉత్తర పదము రెండూ స్త్రీ సమములై ఉంటాయి అని అర్థము. స్త్రీ సమము అనటం వలన సమాసమునకు చివర ప్రథమైక వచనమునకు లోపము కలుగుతుందని సూచింపబడుచున్నది.

ఉదా: మూడు + కన్నులు = ముక్కంటి. ఈ సమాసమునకు మూడు కన్నులు గలవాడు అని అర్థము. 'ఈశ్వరుడు' అని తాత్పర్యము. ఇది అన్య పదార్థ ప్రధానము కాబట్టి ఇది బహువ్రీహి సమాసము. ఇందులో పూర్వ పదము 'మూడు' అన్నది స్త్రీ సమము. 'కన్నులు' అను శబ్దము ప్రథమా విభక్తి బహువచనాంతమైన స్త్రీ సమము. దానికి 'బహువ్రీహిని సమాసాంత కార్యములగు' అనే సూత్రము చేత సమాసాంత కార్యములై, 'కంటి' అని అగును. మూడు + కంటి. 'సమానాధికరణంబగు నుత్తర పదంబు పరబగునపుడు మూడు శబ్దము దు వర్ణమునకు లోపంబును మీది హల్లునకు ద్విత్వంబు నగు' అనే సూత్రము చేత దు వర్ణము లోపించి, కకారమునకు ద్విత్వము కలుగుతుంది. మూ + క్కంటి. ' ద్విరుక్తంబగు హల్లు పదంబగునపు డాచ్చికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు' అన్న సూత్రము వలన ము + క్కంటి = ముక్కంటి అని రూపము ఏర్పడుతుంది.

3. అచ్చిక శబ్దంబు తోడ స్త్రీ సమంబు ప్రాయికంబుగా ద్వంద్వంబగు.

వ్యాఖ్య: ద్వంద్వ సమాసమునందు సాధారణముగా పూర్వపదము స్త్రీసమమై, ఉత్తర పదము అచ్చికమై ఉంటుంది. ఇటువంటి సమాసమును 'అచ్చిక ద్వంద్వము' అంటారు.

ఉదా: అన్న + తమ్ముడు ఇద్దరు కాబట్టి 'లు' లనే బహువచన ప్రత్యయము చేరి అన్న + తమ్ములు

అగును. ఈ రెండు పదాలూ అచ్చిక శబ్దములే. 'అన్న' అనునది స్త్రీ సమము. కాబటి పైన సూత్రములో ఇచ్చిన లక్షణమునకు సరిపోయింది. "ద్వంద్వంబునం బదంబు పయి పరుషములకు గసడదవలగు" అన్న సంధి పరిచ్ఛేదములోని సూత్రము చేత 'అన్న దమ్ములు' అను రూపము ఏర్పడును. ఇది అచ్చిక ద్వంద్వము.

ఈ విధముగానే తల్లిదండ్రులు, ఊరువల్లెలు, అలుమగలు మొదలగు సమాసములు ఏర్పడుతాయి.

అయితే, మగడు + బిడ్డలు మొదలగు పదములు రెండూ అచ్చిక పదములే అయినా సమాసముగా ఏర్పడవు . ఎందుకంటే ఇందులోని పూర్వ పదము స్త్రీ సమము కాదు. దువర్ధకాంతము. కాబట్టి సమాసముగా ఏర్పడవు. వ్యస్తముగానే (విడివిడిగ) ఉంటాయి. ఈ విధంగానే పల్లము + కళ్ళెము =పల్లమును గళ్ళెమును మొదలగు సమాసములు వ్యస్తముగానే ఉంటాయి.

4. త్రికంబు మీది యసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబుగానగు.

వ్యాఖ్య: త్రికము = ఆ,ఆ,ఏ అను నిర్దేశాత్మక సర్వనామములను 'త్రికము' అంటారు. అసంయుక్త హల్లు + వేరే హల్లుతో కూడిలేని హల్లును అసంయుక్త హల్లు అంటారు. (సంయుక్తము = రెండు హల్లులు కలసినది).

ఆ,ఈ,ఏ అను అక్షరములకు పరమందున్న పదము యొక్క మొదటి అక్షరము సంయుక్తాక్షరము కానియెడల, దానికి ద్విత్వము బహుళముగా అగును అని సూత్రార్థము.

ఉదా: ఆ + కన్య. ఇందులో మొదటిది త్రికము. దానిమీది పదము యొక్క మొదటి అక్షరము 'క'. ఇది అసంయుక్తాక్షరము. ప్రస్తుత సూత్రము చేత దీనికి ద్విత్వము బహుళముగా వచ్చును. వచ్చిన యెడల ఆ + క్కన్య అగును. "ద్విరుక్తంబగు హల్లు పరంబగునపుడాచ్చికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు" అన్న సూత్రము చేత 'ఆ' అను వర్ణమునకు హ్రస్వము కలిగి అ + క్కన్య = అక్కన్య అని అగును.

ఈవిధముగానే ఈ + కాలము - ఈ + క్కాలము - ఇ + క్కాలము = ఇక్కాలము; ఏ + లోకము - ఏ+ ల్లోకము = ఎ + ల్లోకము = ఎల్లోకము అనే రూపములు ఏర్పడుతాయి.

ఆ + అశ్వము. ఇక్కడ త్రికమునకు పరముగా హల్లు లేదు. కాబట్టి ప్రస్తుత సూత్రము దీనికి వర్తించదేమో అనిపిస్తుంది. కాని ఒక అచ్చుకి వేరొక అచ్చు పరమైనప్పుడు సంధి జరగదమో, లేదా యడాగమము రావడమో జరగాలి. ఇక్కడ 'ఆ' అనునది దీర్ఘము. తెలుగులో దీర్ఘమునకు సంధి లేదు కాబట్టి యడాగమము కలిగి ఆ + యశ్వము అగును. తర్వాత త్రికమునకు అసంయుక్త హల్లు పరమందుండడం వలన ప్రస్తుత సూత్రమును బట్టి ద్విత్వము కలిగి ఆ + య్యశ్వము అనియై, తరువాత 'ఆ' అను దీర్ఘము హ్రస్వమై, 'అయ్యశ్వము' అనే రూపము ఏర్పడును.

అయితే, ఊష్మములకు, రేఫమునకు ద్విత్వము రాదు. అందువలననే సూత్రములో బాహుళకము విధింపబడినది. ఊష్మములు = శ, ష, స, హ; రేఫములు = ర, ఱ. త్రికము మీది శబ్దముల యొక్క మొదటి అక్షరము ఊష్మము కాని, రేఫము కాని అయితే, ద్విత్వము రాదు. ఉదా: ఆ + రూపము = ఆ రూపము; ఈ + శబ్దము + ఈ శబ్దము. ఇది బాహుళకములో అప్రవృత్తికి ఉదాహరణ.

5. ద్విగువున కేకవచనంబు ప్రాయికంబుగా నగు; మిశ్రంబునకు గాదు.

వ్యాఖ్య: సంఖ్యా పూర్వకమైన కర్మధారయ సమాసము ద్విగు సమాసము. అనగా కర్మధారయ సమాసములోని రెండు పదములలో పూర్వ పదము సంఖ్యా వాచకముగా ఉంటే దానిని ద్విగు సమాసము అంటారు. ద్విగు సమాసములో పూర్వ, ఉత్తర పదములు రెండూ అచ్చికములే అయితే, తరుచుగా సమాసము యొక్క అంతమునందు ఏక వచనమే ఉంటుంది. ఆవిధంగా కాక ఒక పదము అచ్చికము, ఒక పదము తత్సమము అయినచో ఏక వచనము కాదు. అని సూత్రార్థము.

ఉదా: మూడు + చిచ్చులు ఇవి సమాసమైనప్పుడు "సమానాధికరణం బగు నుత్తర పదంబు పరంబగునపుడు

వచ్చును. అప్పుడు 'ముక్కంటి' అను రూపము ఏర్పడును. ఈవిధముగా 'టి' వర్ణము కలుగుట సమాసాంత కార్యము.

కదలి రాజు + చూలు. ఈ సమాసములో పూర్వ శబ్దము చివర ఉన్న ఋ వర్ణము నకు లోపమై కదలిరా + చూలు అని అగును. సమాసాంతమున ఉత్వమునకు ఇత్వము కలిగి 'కదలి రాచూలి' అగును. ఈవిధంగా ఉత్వమునకు ఇత్వము వచ్చుట సమాసాంత కార్యము.

నాలుగు + వాతులు (కలవాడు). మొదటి శబ్దమునకు ఆదేశముగా 'నలు' అనియై 'నలు + వాతులు' అని యగును. సమాసాంతము నందలి వర్ణములకు లోపము కలిగి 'నలువ' అని యగును.

సమాసాంత కార్యములు ఒక్కొక్క సమాసములోను ఒక్కొక్క విధముగా ఉంటాయి. వీటిని బాల వ్యాకరణము స్పష్టముగా, నిర్దుష్టముగా తెలుపలేదు. కావున, ప్రయోగములను బట్టి వాటిని నిర్ణయించుకోవలెను.

8. బహువ్రీహిని స్త్రీ వాచ్యంబగుచో నుపమానంబు మీది మేనునకు బోడి యగు.

వ్యాఖ్య: బహువ్రీహి సమాసములో పూర్వ శబ్దము ఉపమాన వాచకమై, ఉత్తర శబ్దముగా ఉపమేయమగు 'మేను' అను శబ్దము ఉండి, ఆ సమాసము స్త్రీని బోధించునెడల, మేను శబ్దమునకు ఆదేశముగా 'బోడి' అను శబ్దము అగును అని సూత్రార్థము.

ఉదా: అలరు + మేను. పువ్వు వంటి శరీరము గల స్త్రీ అనే అర్థములో ఈ రెండు పదములు సమసింపగా అలరు + మేను = అలరు + బోడి = అలరుబోడి అని అగును. ఈవిధముగానే ననబోడి, పూబోడి వంటి రూపములు ఏర్పడును.

9. ద్వంద్వంబునందు ఋ కారంబునకు రవర్ణంబు విభాష నగు.

వ్యాఖ్య : ద్వంద్వ సమాసము నందు పూర్వ పదము యొక్క చివరి ఋ వర్ణమునకు బదులుగా అత్వ విశిష్టమైన రకారము విభాషగా వచ్చును అని సూత్రార్థము. ఇది సాంస్కృతిక ద్వంద్వము. అనగా సంస్కృత పదములకు సంబంధించినది.

ఉదా: మాతృ + పితలు. ఇచ్చటి ఋ వర్ణమునకు 'ర' అను వర్ణము రాగా మాత్ + ర + పితలు = మాత్రపితలు అని యగును. సూత్రమునందు రవర్ణాదేశము విభాష కాబట్టి, ర వర్ణము రాని పక్షమున 'మాతాపితలు' అని యగును.

10. సమాస విభక్తికి లోపంబగు. లట్టునకు గాదు.

వ్యాఖ్య: సమాసము నందు పూర్వ శబ్దము యొక్క విభక్తికి లోపమగును. ద్వితీయాది విభక్తులకు బహువచనమునందు ఆగమముగా వచ్చే లకారమునకు మాత్రము లోపము రాదు. అని సూత్రార్థము.

ఉదా: రామునియొక్క + బాణములు. అని ఉండగా, ప్రస్తుత సూత్రము చేత 'యొక్క' అను విభక్తికి లోపము రాగా, 'రాముని బాణములు' అని అగును.

సరసములు + వచనములు. ఇందులో పూర్వ శబ్దము చివర ఉన్న బహువచన ప్రత్యయమైన 'లు' కర్ణము ప్రస్తుత సూత్రము చేత లోపించును. అప్పుడు సరసము + వచనములు. అగును. "కర్మధారయంబుల మువర్ణకంబునకు బుంపులగు" అను నియమమును బట్టి 'సరసపు వచనములు' అని అగును.

వేయి + వెలుగులు. "బహువ్రీహిని సమాసాంత కార్యంబులుం గానంబడియెడి" అన్న నియమము వలన చివరి లు వర్ణకము లోపించును. వే + వెలుగు. "బహువచనంబు పరంబగునపుడు రేయి ప్రభృతుల తుది యక్షరంబు లోపించు, ఈ లోపంబు సమాసంబులందు జూపట్టెడి" అను బాల వ్యాకరణము, ఆచ్ఛిక పరిచ్ఛేదములోని సూత్రము ప్రకారము సమాసములో పూర్వ పదమైన 'వేయి' శబ్దము యొక్క చివరి 'యి' వర్ణమునకు లోపము కలిగి 'వే వెలుగు' అని అగును.

గుణముల యొక్క + ప్రోక. ఇందులో విభక్తికి లోపము వచ్చి (యొక్క అనునది షష్ఠీ విభక్తి ప్రత్యయము) గుణముల + ప్రోక = గుణముల ప్రోక అని అగును. లడాగమమునకు (లట్ + అగమము = లట్టు) నకు లోపము రాదు. కాబట్టి గుణముల ప్రోక అనియే ఉండును.

Smt. Kandukuri Rajyalakshmi Certificate College for Women Course, Rajahmundry.

Consolidated Monthly Class Attendance Register for Intermediate

For the Month of July, 2022

Group HPT Medium EM

2021 – 22

Certificate Course – Ist I BA. Sp. Tel

Duration: 30 days

Code: [illegible]

Name of the student

Roll No.	NAME OF THE STUDENT	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20	21	22	23	24	25	26	27	28	29	30	31	No. of Working Days	No. of Days Present
1	E. [illegible]	✓	✓		✓	✓	✓	×	✓			✓	✓	✓	✓	✓	✓		✓	✓	×	✓	✓	✓		✓	✓	✓	×	✓	✓			
2	E. [illegible]	✓	✓		✓	✓	✓	✓	✓			✓	✓	✓	✓	×	✓		✓	×	✓	✓	×	✓		✓	✓	×	✓	✓	✓			
3	I. [illegible]	✓	✓		×	✓	✓	✓	✓			×	✓	✓	×	✓	✓		✓	✓	✓	✓	✓	✓		✓	✓	✓	✓	✓	✓			
4	J. [illegible]	✓	✓		✓	×	×	✓	✓			✓	✓	✓	×	✓	✓		✓	✓	×	✓	✓	✓		✓	✓	✓	✓	✓	✓			
5	H. [illegible]	×	✓		×	×	✓	✓	✓			×	✓	×	✓	✓	✓		✓	✓	✓	✓	✓	✓		✓	✓	✓	✓	✓	✓			
6	M. [illegible]	×	✓		✓	✓	✓	✓	×			×	✓	×	✓	×	✓		✓	✓	×	✓	✓	✓		✓	×	✓	✓	✓	✓			
7	P. [illegible]	✓	×		✓	✓	×	×	✓			×	✓	✓	✓	✓	✓		✓	✓	✓	✓	×	✓		✓	✓	×	✓	✓	✓			
8	P. [illegible]	✓	×		✓	✓	×	✓	✓			×	×	✓	×	✓	✓		✓	✓	✓	✓	✓	✓		✓	×	×	✓	×	✓			
9	P. [illegible]	×	×		✓	✓	×	×	×			×	✓	✓	✓	✓	✓		✓	✓	×	✓	✓	✓		✓	×	✓	✓	✓	✓			
10	P. [illegible]	✓	✓		×	×	✓	✓	✓			✓	✓	✓	×	✓	✓		✓	✓	✓	✓	✓	✓		×	×	✓	✓	✓	✓			
11	T. [illegible]	✓	×		×	✓	×	✓	×			×	✓	✓	✓	×	✓		×	×	×	×	✓	✓		✓	×	×	×	×	×			

PRINCIPAL
S.K.R. COLLEGE FOR WOMEN
NITHAKARINI SAMAJ
Endowments Dept, Govt. of Andhra Pradesh
RAJAMAHENDRAVARAM

P. [illegible]
I/c of the Dept

S.K.R.C.W. (O)

SKR COLLEGE FOR WOMEN, RAJAMAHENDRAVARAM

భాగం - అ

I. ఈ క్రింది వాటిలో ఆరింటికి సమాధానాలు రాయండి. $5 \times 5 = 30$

1. ఉత్తర ద్రావిడ భాషలు
2. ద్రావిడ భాషల్లో సంఖ్యావాచకాలు
3. అదాన ప్రదానాలు
4. మాండలిక రేఖ
5. అర్థ సంకోచం
6. ఐతరేయ బ్రాహ్మణంలో 'ఆంధ్ర' శబ్దం
7. ఆర్యభాషా కుటుంబం
8. ముండారి భాషలు

భాగం - ఆ

II. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $5 \times 10 = 50$

1. భాషా - స్వరూప స్వభావాల గురించి వివరించండి.

(లేదా)

మాండలికం అంటే ఏమిటో నిర్వచించి, మాండలికాలు ఎన్ని రకాలో వర్గీకరించండి.

2. భారతదేశంలోని భాషా కుటుంబాల గురించి రాయండి.

(లేదా)

ద్రావిడ భాషా కుటుంబం గురించి, ఆ భాషల వ్యాప్తి గురించి క్లుప్తంగా రాయండి.

భాగం - అ

I. ఈ క్రింది వాటిలో ఆరింటికి సమగ్ర వ్యాఖ్య రాయండి. 6 × 5 = 30

1. ఆర్య వ్యవహారంబు దృష్టంబు గ్రాహ్యంబు
2. క్త్వార్థంబైన యిత్తునకు సంధిలేదు
3. జిత్మ బిందు పూర్వంబగు
4. అత్తునకు సంధి బహుళము.
5. దంత్య తాలవ్యంబులయిన చజలు సవర్ణంబులు
6. లక్షణ విరుద్ధంబగు భాష గ్రామ్యంబు
7. ద్రుత ప్రకృతికము మీది పరుషములకు సరళములగు
8. సమానంబునందు ద్రుతంబునకు లోపంబగు

భాగం - ఆ

II. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 2 × 10 = 20

1. ఆదేశ సంధులను సోదాహరణంగా వివరించండి.

ఆగమ సంధులను ఉదాహరణలతో వివరించండి.

S.K.R.C.W. (O)

SKR COLLEGE FOR WOMEN, RAJAMAHENDRAVARAM

నివేదిక

ది.01/07/2022 నుండి ది.30/07/2022 వరకూ నిర్వహించిన సర్టిఫికెట్ కోర్స్ నందు స్పెషల్ తెలుగు విద్యార్థినులు తమ సిలబస్‌లో లేని తెలుగు భాషకు సంబంధించిన భాషా చరిత్ర, చిన్నయ సూరి బాలవ్యాకరణంలోని కొన్ని పరిచ్ఛేదకులను తెలుసుకొనుట జరిగినది.

భాషకు మూలమైన వ్యాకరణాంశములు చదువుట వల్ల విద్యార్థినులకు భాష పట్ల పూర్తి అవగాహన కలిగినది. తెలుగు భాష వ్యవహారంలోని పదాలు, వాటి అర్థాలనూ, మాండలికాలను విద్యార్థులు నేర్చుకోవడం వల్ల వివిధ ప్రాంతాల వారి యాస బాసల పట్ల అవగాహన కలిగినది.

ఇట్లు

తమ విధేయురాలు

పి.కుసుమ కామేశ్వరి

I/C of the Dept.

PRINCIPAL
S.K.R. COLLEGE FOR WOMEN
HITHAKARINI SAMAJ
Entrance Dept.Gowlipet
RAJAMAHENDRAVARAM

శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి స్త్రీల కళాశాల,

రాజమహేంద్రవరము

తెలుగుశాఖ

ప్రశంసా పత్రం

కుమారి .....

శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి స్త్రీల కళాశాల, తెలుగు శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన "Certificate Course in Basha Sastram & Bala Vyakaranam" నందు పాల్గొన్న సందర్భముగా అందించిన ప్రశంసా పత్రము.

పి. కుసుమకామేశ్వరి
తెలుగు శాఖాధిపతి

కళాశాల ప్రధానాచార్యులు
PRINCIPAL
S.K.R. COLLEGE FOR WOM.
HITHAKARINI SAMAJ
Endowments Dept.,Govt.of Andhra Pradesh
RAJAMAHENDRAVARAM

DEPARTMENT OF TELUGU

2021-22

REMEDIAL COACHING

Not all students learn at the same pace; some students require extra attention The basic premise of remedial coaching is to help students to Catch-up to their peers. When students academically fall behind, a gap opens between their abilities and that of their peers. Over the time, this gap gathers a place and widens to the point where learning in other area is affected.

Remedial Coaching focuses on basic concepts, develop better study habits and to develop confidence in the students for respective subjects. Remedial classes help to close the gap between what a student knows and what he is expected to know.

OBJECTIVES:

1) To identify the potential learning gaps those are hindering the students' progress in the classroom.
2) To improve Academic Skills of the students in the Telugu Subject.
3) To raise the level of comprehension of basic subjects to provide a strong platform for further academic work.
4) To strengthen their understanding, widen knowledge base and attitudes in the concerned subjects.
5) To improve the performance and quality of students and capacitated them

REMEDIAL CLASSES:

Remedial classes are organised in college to assist weak students or the slow learners to improve their performance and understand the basic concepts of a course. Individualised attention during remedial classes helps the students to overcome the subject specific difficulties and improve their grades in final university examination. The main objective of these classes is to provide student centric education to cater the individual needs of the students with well-designed strategies.

The following procedure is followed to conduct remedial classes:

a. SELECTION OF STUDENTS:

First of all, the courses are selected on the basis of previous semester result and level of difficulty. Students of on-going classes are identified on the basis of previous semester examination marks and students of first semester are identified on the basis of marks in Mid Semester Tests and continuous internal evaluation from all UG course. Backlog students and students who voluntarily want to join classes because of difficulty to pace with class are also facilitated with remedial classes.

b. COURSE SCHEDULE PREPARATION:

Schedule for remedial classes is prepared, usually conducting classes before or after regular class hours and at the end of the semester i.e. after the completion of the syllabus in the examination preparatory days. Students are divided into small sized groups. Concerned subject Lecturers in the departments is assigned duty to assist one group. The record of attendance is also maintained by the faculty members.

c. ANALYZING WEAKNESS AND STRENGTHS OF STUDENTS:

After the selection of students and allotment of groups the concerned teacher evaluates the weak points of the students from the previous performance in examinations. We selects the topics from the course which the students were not able to understand during regular classes. We also conducts a discussion with the students to find out the reason of unintelligibility of those topics. After discussion with the students, we, comes to know about strong and weak points of the student and in consequence to this we designs our strategy for remedial classes.

d. CONDUCT OF REMEDIAL CLASSES :-

Different student centre techniques/ strategies are used for remedial classes to achieve desired level of learning. Concepts are divided in small parts and demonstrated in simple language. Basics of subjects are cleared through individualized methods, notes on important topics and University question bank are provided. Faculty members give academic as well as personal advice or counselling to student. Revision of important topics is focused and teachers discuss the way of presenting answers in the exam to score good marks. Critical topics are re-explained for better understanding by the faculty of the Department. Regular tests are conducted to assess the progress of students. We communicate regularly with parents regarding.

e. PROGRESS REPORT:-

Each faculty member, who teaches remedial classes, maintains all the records like attendance, topic covered, teaching learning material etc. The records are kept in proper manner as prescribed by higher authority from time to time. Performance of the enrolled students in final semester examination is the key indicator of success. After the declaration of results of final semester of students a progress report is prepared by each faculty member in prescribed format explaining the number of enrolled students and pass percentage of the group allocated. If required, strategies of teaching are re-designed for next sessions according to progress report.

S.K.R.COLLEGE FOR WOMEN, RAJAHMUNDRY

DEPARTMENT OF TELUGU

REMEDIAL COACHING

Name of the Lecturer: P.KUSUMA KAMESWARI ,K.S.ANNAPURNADEVI, P.VIJAYALAKSHMI
Semester-Vth Sem, IIIrd Sem, Ist Sem

Class IIBA-Sp.Telugu **Year-2021-22**

S.NO	Name of the Student	Marks obtained in the previous semester Mid	TOPIC COVERED					Marks obtained tin the internal exam after remedial coaching	Signature of the student	Remarks
			Dt	Dt	Dt	Dt	Dt			
			7/2/21 Vyakaranam	8/2/21 Sandhi Parichhedam	9/2/21 Sandhi Parichhed	10/2/21 Mandalikaalu	11/2/21 Telugu Bashaa Kutumbaaalu			
1.	K.Rajyalakshmi	C						C		
2.	Y.Sowjanya	C						B+		
3.	J.Adilakshmi	B						B+		
4.	K.Durga Bhavani	B						B+		

S.NO	Name of the Student	Marks obtained in the previous semester Mid	TOPIC COVERED							
			Dt	Dt	Dt	Dt	Dt			
			21/3/21 Nannaya	22/3/21 Thikkana	23/3/21 Srinatha Yugam	24/3/21 Rayalayugam	25/3/21 Nayaka Rajulu			
1.	M.Vijayalakshmi	B						B+		
2.	M.Anantha Lakshmi	B						B+		

Class IBA-Sp.Telugu **Year-2021-22**

S.NO	Name of the Student	Marks obtained in the previous semester Mid	18/4/22 Bejjamahadevi	19/4/22 Pothana	20/4/22 Prahlada	21/4/22 Thikkana	22/4/22 Molla	Marks obtained tin the internal exam after remedial coaching	Signature of the student	Remarks
1.	K. jyothisri	06						D		
2.	P. silaja	07						D		
3.	E.Madhubala	09						B+		
4.	T.Bindu Madhavi	07						-		

S.K.R.COLLEGE FOR WOMEN, RAJAHMUNDRY

DEPARTMENT OF TELUGU

REMEDIAL COACHING

Name of the Lecturer: P.KUSUMA KAMESWARI ,K.S.ANNAPURNADEVI, P.VIJAYALAKSHMI
Semester- IIIrd Sem

Class II Degree-Gen.Telugu **Year-2021-22**

S.NO	Name of the Student		Marks obtained in the previous semester Mid	TOPIC COVERED					Marks obtained tin the internal exam after remedial coaching	Signature of the student
				Dt	Dt	Dt	Dt	Dt		
				28/3/22 Telugu Katha	29/3/22 Anuvaada rakaalu	30/3/22 Patrikalu-rakaali	31/3/2022 Print Media	1/4/2022 Electronic Media		
	BA									
1.	V.Poojitha		F						D	
2.	V.Vasanthi		F						C	
3.	B. Ramalakshmi		F						D	
	B.Com									
1.	A. likhitha		F						D	
2.	V.Gaganasri		F						D	
	B.Sc									
1.	P.Venkata Jyothi Priyanka		F						C	
2.	J.Vagdevi		Ab							

S.K.R.COLLEGE FOR WOMEN, RAJAHMUNDRY

DEPARTMENT OF TELUGU

REMEDIAL COACHING

Name of the Lecturer: P.KUSUMA KAMESWARI ,K.S.ANNAPURNADEVI, P.VIJAYALAKSHMI
Sem-I

Class - I Degree All Groups **Year-2021-22**

S.NO	Name of the Student		Marks obtained in the previous semester Mid	Topics Covered Raajaneeti 2/5/22	Thikkana 3/5/22	Doumyudi Dharmopadesam 4/5/22	Srinadha 5/5/22	Molla 6/5/22	Marks obtained tin the internal exam after remedial coaching	Signatur the stud
1.	Ch.Prasanna	BA	F							
2.	N.Ramya Sri		F							
3.	V. Bhaskara Kumari		F							
4.	G.Akhila	B.Com	F							
5.	P.Kavya		F							
6.	P.Mahalakshmi		F							
7.	S.Lavanya rani		F							
8.	T.Bulliyamma		F							
9.	K.Saveena angel		F							
10	K.Neha		F							
11	T.Mrudula		F							
12	Ch.Lalitha		F							

13	P.Priyanka		F							
14	T.Niharika		F							
15	Y.Bindu phani priya		F							
16	Y.Karunabala Santhoshi		F							

SKR COLLEGE FOR WOMEN, RAJAHMUNDRY

Department of Telugu

List of Seminars

2021-22

2021-22	T.sai sandhya	IIB.Com	Adhunika kavulu
	S.Dhana lakshmi	IIB.Com	Adhunika kavulu
	Ch.Estheru rani	IIB.Com	Adhunika kavulu
	K.Himabindu	IIB.Com	Adhunika kavulu
	K.Lakshmi prasanna	IIB.Sc	Pracheena Kavulu
	E.Shara	IIB.Sc	Pracheena Kavulu
	L.Anisha	IIB.Sc	Pracheena Kavulu
	M.Divya Prasanna	IIB.Sc	Pracheena Kavulu
	S.M.Sai lakshmi	IIB.Sc	Pracheena Kavulu
	J.Manisha	IIBA	Pracheena Kavulu
	E.Tanuja	IIBA	Pracheena Kavulu
	G.Vijaya durga	IBA	Adhunika kavulu
	S.Swathi	IBA	Adhunika kavulu
	K.Naveena	IBA	Adhunika kavulu
	Y.seshu kumari	IBA	Adhunika kavulu
	N,Renuka	IBA	Adhunika kavulu

	K.Mary	IBSc	Adhunika kavulu
	D.Reshma	IBSc	Pracheena kavulu
	Y.Devi	IBSc	Adhunika kavulu
	A.Lalitha	IBSc	Pracheena kavulu
	K.Niharika	IBSc	Adhunika kavulu
	KVVND Bhavani	*IB.Sc*	Pracheena kavulu
	M.subhashini	*IB.Sc*	Adhunika kavulu
	R.Surekha	*IB.Sc*	Pracheena kavulu
	B.Divya	*IB.Sc*	Pracheena kavulu
	U.Triveni	*IB.Sc*	Pracheena kavulu

Sign of the I/C of the Dept

Sign of the Principal

Implementation of ICT and LMS in Teaching-Learning

ICT enables the use of innovative educational resources for establishing an active collaboration of students. During the pandemic period, the use of ICT and LMS has contributed greatly to the educational sector of our society. The introduction of online classes, power point presentations and online courses has changed the way a person looks at education. Not only has education now become much accessible at the comfort of your house, it has also been made affordable for all. With the efforts put up by the government, many students have now access to their own laptops and ultimately to online learning. Online learning has been designed to make the learner feel comfortable learning at their own pace. Power point presentations have proven to provide students with essential synopsis that can be useful for reference and note making. Online classes through Zoom, Google Meet and WebEx has solved the problem of social distance among people while making sure that they're getting quality education at the comfort of their house.

1:16 75%

Your videos

Videos Shorts Live

No views · 2 years ago

0 0

Dutavakyam

67 views · 2 years ago

0 0

Harijana Satakam

57 views · 2 years ago

0 0

Complex compounds part2

29 views · 2 years ago

1 0



FUNDAMENTAL components of Taxanomy

61 views · 2 years ago

5 0

BANKING - UNIT 1

35 views · 2 years ago

Made for Kids

0 0

Systems of Poultry framing

44 views · 2 years ago

Made for Kids

0 0

Home Shorts Subscriptions Library

1:15 75%

Your videos

Videos Shorts Live

14:31

Once upon a time

25 views • 2 years ago

15:53

Poultry farming

34 views • 2 years ago

37:30

Taxonomic resources - Plant Herbarium

21 views • 2 years ago

22:45

BHAASHACHARITRA.. Bhaashothppatti-vadaalu.

234 views • 2 years ago

19:42

Vagjmayam-saraswatam-sahityam

229 views • 2 years ago

23:08

Concepts of National income

20 views • 2 years ago

21:41

Society and Education - SC...

35 views • 2 years ago

Society and Education - SCOPE

Home Shorts Subscriptions Library

62% 10:26 AM

sha charithra - Read-only

an't save change...

Smt.KANDUKURI RAJYALAKSHMI COLLEGE FOR WOMEN
RAJAMAHENDRAVARAM

DEPARTMENT OF TELUGU

అంశము పేరు : భాషోత్పత్తి – వాదాలు

POWER POINT PRESENTED BY :
K.S.ANNAPURNA DEVI, (M.A, M.Phil) LECTURER IN TELUGU.

1

- భాష - అర్థ వివరణ
- భాషావేత్తల సిద్ధాంతాలు

భాష - అర్థ వివరణ

'భాష' అన దాతువు నుంచి భాష ఏర్పడినది . 'వ్యక్తమైనవాక్' అని అర్థము . మానవుడు చూసిన వస్తువులను, భావించిన భావాలను, పొందిన అనుభూతులను తోటివారికి తెలుపుచూ కావించు మాటల సముదాయము భాష . మానవుడు మొదట అరచుట, అవయవాల చలనం , ధ్వనులు చేయుట , బొమ్మల వంటి భాషేతర సాధనాల ద్వారా భావ వ్యక్తీకరణ చేసేవాడని , క్రమంగా ధ్వనులనుంచి వర్ణాలు , వర్ణాలనుంచి పదాలు , పదాలతో వాక్యాలు ఏర్పరుచుకున్న భాష ద్వారా మానవుడు భావ వ్యక్తీకరణ చేయగలిగాడని భాషా శాస్త్రవేత్తలు భాషా క్రమ వికాసాన్ని వివరించారు . భాష యొక్క క్రమ వికాస చరిత్రను తెలిపేది భాషా శాస్త్రం కాగా, ఇంద

Recorder

1:01 PM
aya · Read-only
an't save change...

Smt. KONERU LAKSHMAYYA NAYALAKSHMI COLLEGE FOR WOMEN

NAYAKANESTRA NAYAKAM

DEPARTMENT OF TELUGU

అంశము పేరు :

ప్రాచ్యన్నయ యుగం – సాహిత్య వికాసం

POWER POINT PRESENTED BY

K.LAKSHMAPURNA DEVI (M.A., M.PHIL) LECTURER IN TELUGU

1



XRecorder

K.S. Annapurna devi - Telugu Dept.
2020 - 2021. online classes.

Today



SKR College for women - Telugu Dept - - 2020 - 2021.
online classes.

Subject	MONTH	Name of Lecturer	Date	Group	Medium	No of Students Registered	No of Students Attended	App Used	Paper	TOPIC COVERED	COVERAGE OF SYLLABUS(%)
LUGU	APRIL	K.S. ANNAPURNA DEVI	26/4/21	3RD BA	Telugu.	6	4	Whats App	Elective.	Introduction	
				BA	Telugu	6	4	Whats App	Cluster1	Introduction	
			27/4/21	BA	Telugu	6	4	Whats App	cluster2	Introduction	
			28/4/21	BA	Telugu	6	4	Whats App	Elective	Janapada vrgeekarana	
				BA	Telugu	6	3	Whats App	cluster3	Aadhinka Telugubhasha	
			294/21	BA	Telugu	6	3	Whats App	cluster1	Anuvaadam ardha vivarana	
				BA	Telugu	6	4	Whats App	cluster3	Sandhi	
			30/4/21	BA	Telugu	6	3	Whats App	cluster3	Samaasam.	
				BA	Telugu	6	3	Whats App	elective	Janapada vigjnanam valla prayojanaalu.	
			1/5/21	BA	Telugu	6	4	Whats App	cluster1	Anuvadam -swarupa swabhaavaalu.	25%
				BA	Telugu	6	3	Whats App	cluster2	JOURNALISM. Introduction	
				BA	Telugu	6	3	Whats App	cluster3	Lingamu	
				2ND BSC	TM&EM	95	30	Googlemeet	Leadership Educ	Introduction	
MAY	1ST WEEK		3/5/21	BA	TM	6	3	Whats App	Elective	Janapada vgnaanaaniki praachyulu che	25%
				BA	Tm	6	3	Whats App	cluster1	Anuvaada pramanaalu.	
